క్లుప్తంగా

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలి



శిక్షణను పరిశీలిస్తున్న జేసీ నవీన్

ఆమదాలవలస: ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలని ఆమదాలవలస నియోజకవర్గ ఆర్వో, జేసీ ఎం.నవీన్ అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పీఓలు, ఏపీఓలు 699 మందికి ఈవీఎంల వినియోగం, ఎన్నికల విధులపై శనివారం నిర్వహించిన శిక్షణను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లోఉన్న ఈవీఎంలను తనిఖీ చేశారు. తహసీల్దార్ వేణుగోపాల్, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ



శిక్షణ ఇస్తున్న డీఆర్పీ

నరసన్నపేట: స్థానిక బోర్డు ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్నికల సిబ్బంది 689 మందికి శిక్షణ నిచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ కొనసాగింది. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు ఎలా వినియోగించాలి అనేది డీఆర్పీలు వివరించారు. పోలింగ్ సిబ్బంది ఏ విధంగా పనిచేయాలి.. ఎవరెవరు ఏయే విధులు నిర్వహించాలనేది వివరించారు. ఉదయం ఆర్వో రామ్మోహన్‌రావు శిక్షణను ప్రారంభించారు.

మధుబాబుకు ఘన సత్కారం



మధుబాబు దంపతులను సత్కరిస్తున్న వైద్యులు, విద్యావేత్తలు

పాతపట్నం: మండల కేంద్రంలోని బాలాజీనగర్‌కు చెందిన శాసనపూరి మధుబాబు విద్యారంగానికి చేసిన సేవలకు గోవా కేంబ్రిడ్జి డిజిటల్ యునివర్సిటీ ఇటీవల గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. మధుబాబును పాతపట్నం విద్యావేత్తలు, వైద్యులు గూడేన సోమశ్వరరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ తూలుగు తిరుపతి రావు, బందన శ్రీనివాసరావు, బొయిన దాలిశెట్టి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన ఉన్న కల్యాణ మండలంలో మధుబాబు దంపతులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాతపట్నం, హిరమండలం ఎంఈఓలు బి.శ్రీధర్, కె.రాంబాబు మాట్లాడుతూ మధుబాబు గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలను యువతతో ఏర్పాటు చేయించి, ఒక్కో గ్రంథాలయానికి రూ.10 వేల విలువైన పుస్తకాలు అందించారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ప్రతి ఏడాది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించి నగదు బహుమతులు అందజేశారన్నారు. పాతపట్నం పరిసర ప్రాంతాల్లో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో శాసనపూరి మహేశ్వరరావు, సైకాలజిస్ట్ జి.రాజేశ్వరరావు, బి.శంకరనారాయణ, పి.అప్పారావు, నూలు బుజ్జి, నల్ల కుమారస్వామి, బందన వామన మురళి, కె.సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



నరసన్నపేట: రాజీనామా చేస్తున్న మాకివలస వలంటీర్లు

సారవకోట: మండలంలోని అంగూరు, అవలింగి పంచాయతీలకు చెందిన 13 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. అంగూరు పంచాయతీకి చెందిన ఇద్దరు, అవలింగి పంచాయతీకి చెందిన 11 మంది తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ రాంబాబుకు అందజేశారు.

నరసన్నపేట: మండలంలోని మాకివలస సచివాలయం పరిధిలోని 17 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు సమర్పించారు. మాకివలసలో 11 మంది, కిళ్లాంలో ఆరుగురు రాజీనామా చేశారు.జగనన్నను మళ్లీ సీఎంను చేసేందుకు కష్టపడి పనిచేస్తామన్నారు.

కొత్తూరు: మండలంలోని మెట్టూరు గ్రామ సచివాలయం పరిధిలోని 8 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.



కొత్తూరు: రాజీనామా పత్రాలను అందజేస్తున్న మెట్టూరు వలంటీర్లు



పాతపట్నం: కాగువాడలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పోలాకి: ధర్మాన కృష్ణచైతన్యకు తిలకం దిద్దుతున్న మత్స్యకార మహిళ



పోలాకి: గుల్లవానిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జగనన్న పాలనను.. మళ్లీ దీవించండి..



సరుబుజ్జిలి: పెదవెంకటాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్



నరసన్నపేట: యారబాడులో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన రామలింగన్నాయుడు



నరసన్నపేట: నరసన్నపేటలోని కొత్తవీధిలో ప్రచారం చేస్తున్న ధర్మాన శ్రావణి, గ్రీష్మ

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మత్స్యకారులకు అన్ని రకాలుగా మేలు జరిగిందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండలం గుప్పెడుపేట, చిన్నకొవిరిపేట, గుల్లవానిపేట గ్రామాల్లో మత్స్యకారనాయకుడు, రాష్ట్ర నృత్యఅకాడమీ డైరెక్టర్ లండ యర్రయ్యతో కలిసి శనివారం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాలో మత్స్యకార కుటుంబానికి చెందిన సీదిరి అప్పలరాజుకు మంత్రి పదవితో సీఎం జగన్ గౌరవించారన్నారు. రానున్న ఎన్నికల్లో మత్స్యకారులందరూ సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు.

- నరసన్నపేట మండలంలోని యారబాడు, లింగాలపాడు, కోటారపల్లి, యారుబాడు ఐ కాలనీ, మీఎస్‌పురం, గోకయ్యవలస, చేనులవలసల, నరసన్నపేట మేజరు పంచాయతీ పరిధిలోని కొత్త వీధి, బైరాగి వీధి, భవానీపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్‌ను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కుమారుడు ధర్మాన రామలింగన్నాయుడు, కోడళ్లు ధర్మాన శ్రావణి, ధర్మాన గ్రీష్మ ప్రచారం నిర్వహించారు.
- పాతపట్నం మండలంలోని బూరగాం, కాగువాడ గ్రామాల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి రానున్న ఎన్నికల్లో పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
- కొత్తూరు మండలంలోని కర్లెమ్మ పంచాయతీ పరిధి అఫీషియల్ కాలనీలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ ఎన్నికల ప్రచారం చేశారు. పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పోటీ చేస్తున్న రెడ్డి శాంతిని, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.
- సరుబుజ్జిలి మండలం పాలవలస పంచాయతీలోని పెదవెంకటాపురం, పాలవలస గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: అఫీషియల్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ



నరసన్నపేట: రింగాలపాడులో ప్రచారం నిర్వహిస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



వైఎస్సార్‌సీపీలోకి చేరినవారికి కండువాలు వేస్తున్న చిరంజీవినాగ్

సరుబుజ్జిలి: పాలవలస పంచాయతీ పెదవెంకటాపురం గ్రామంలో టీడీపీకి చెందిన మాజీ సర్పంచ్ పాగిరి అప్పారావుతోపాటు 15 కుటుంబాలకు చెందివారు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో మచ్చ రాంబాబు, జగదీష్, గణేష్, ప్రసాద్, రోహిత్, రాము తదితరులు ఉన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ జి.వి.శివానంద మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, సర్పంచ్ గజ్జన మోహన్‌రావు, పార్టీ నాయకులు అల్లు శ్రీనివాసరావు, గురుగుబెల్లి గణేశ్వరరావు, మచ్చ తిరుపతిరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల గుర్రు..!

పోలాకి:

నరసన్నపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి శనివారం నామినేషన్ సమయంలో గేటు బయటే టీడీపీ, జనేసన, బీజేపీలకు చెందిన ముఖ్య నాయకులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. నామినేషన్ సమయంలో అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులకే అవకాశం ఉంది. ఆ సమయంలో నలుగురు టీడీపీ నాయకులకు రమణమూర్తి తీసుకువెళ్లారు. మరోవైపు రమణమూర్తి భార్య సుగుణమ్మ మరోసెట్ నామినేషన్ వేశారు.

ఆ నామినేషన్‌కు సైతం మరో నలుగురు టీడీపీ నాయకులే వెనుక ఉన్నారు. బీజేపీ, జనసేన నియోజకవర్గస్థాయి నాయకులకు అసలు అక్కడ అవకాశమే కల్పించలేదు. ఆ సమయంలో వారి ఆవేదన అడవికాచిన వెన్నెలలా మారింది. ఈ విషయాన్ని గమనించిన ఓ టీడీపీ నాయకుడు బయటకు వెళ్లి జనసేన నాయకుడికి లోపలకు అవకాశం ఇచ్చి, కొంత శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ బీజేపీ నాయకులు మాత్రం గుర్రుగా అక్కడి నుంచి వెళ్లిపోవటం గమనార్హం.

నామినేషన్‌కు తరలిరావాలి

పొందూరు: ఈ నెల 22న ఆమదాలవలసలోని తహసీల్దార్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా స్పీకర్ తమ్మినేని సీతారాం నామినేషన్ దాఖలు చేయనున్నారని జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పార్టీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్ తెలిపారు. పొందూరులో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 29 పంచాయతీల నుంచి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగిడి లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు ప్రతాప్ కుమార్, పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, ఉపసర్పంచ్ అనకాపల్లి గోవింద, నాయకులు కూన రమణమ్మ, గుడ్ల మోహన్, గిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పార్టీ కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్

ఎల్.ఎన్.పేట: ఈ నెల 22వ తేదీన పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి నామినేషన్ వేస్తున్నారని, ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి శనివారం ఒక ప్రకటనలో కోరారు. సోమవారం ఉదయం 9:30 గంటలకు పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలోని నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకోవాలన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేస్తారన్నారు. పాతపట్నం ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌హన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు.

అభివృద్ధిలో.. బెలమరపాలవలస భేష్

జనాభా: 2900 మంది డీబీటీ: 13,62,25,917 నాన్ డీబీటీ: 17,52,67,650

- ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పూర్తిగా మారిన గ్రామ రూపురేఖలు
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలను కార్యరూపంలో పెట్టిన స్థానిక నాయకత్వం
- నేడు అన్నివర్గాల నుంచి అందుతున్న ఆదరాభిమానం



బెలమర జంక్షన్ వద్ద డీపీఎన్ రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ (ఫైల్)

పోలాకి:



బెలమర పాలవలస గ్రామ పంచాయతీ... మండల కేంద్రానికి దూరంగా ఉంది. పదహారు సామాజిక వర్గాలకు చెందిన దాదాపు 2900 మంది జనాభా, 720 కుటుంబాలతో ఐదేళ్ల క్రితం గ్రామ సచివాలయం హోదాను దక్కించుకుంది. అప్పుడే సచివాలయం పరిధిలోని ఐదుగ్రామాలైన బెలమర, పాలవలస, చిన్నకోడూరు, కిల్లిబుచ్చెన్నపేట, జొన్నయ్యపేటలలో అభివృద్ధి దిశగా అడుగులు పడ్డాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. అభివృద్ధి అంటే ఏంటో చూసొద్దాం రండి బెలమర పాలవలస..! అంటున్నారు.. అక్కడి ప్రగతిని చూసినవారు.

ఐదేళ్లలో చేపట్టి అభివృద్ధి పనులు..

- రూ. 97 లక్షలతో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ భవనాల సముదాయం.
- రూ.31లక్షలతో నాడు–నేడు ద్వారా పాఠశాల అభివృద్ధి.
- రూ.15లక్షలతో బీసీ కాలనీకి సీసీ రహదారి నిర్మాణం.
- రూ.2.4కోట్లతో డీపీఎన్ రహదారి ఏర్పాటు.
- రూ.12లక్షలతో పాలవలసలో ఇంటింటికీ కుళాయిలు.
- రూ.12లక్షలతో చిన్నకోడూరులో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు.
- రూ.5లక్షలతో జొన్నయ్యపేటలో ఇంటింటికీ కుళాయిలు.
- రూ.5లక్షలతో కిల్లిబుచ్చెన్నపేటలో ఇంటింటి కుళాయిల నిర్మాణం.
- రూ.2లక్షలతో శ్మశానానికి విద్యుత్ సదుపాయం.
- రూ.3లక్షలతో జగనన్న కాలనీలో మౌళిక వసతుల ఏర్పాటు.
- రూ. 2లక్షలతో చిన్నకోడూరు సీసీ రహదారి నిర్మాణం.
- రూ.8 లక్షలతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు.

సీఎం జగన్ ఆలోచనకు కార్యరూపం



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనకు కార్యరూపంగా మా గ్రామాన్ని తీర్చిదిద్దాం. మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ప్రణాళికలు వేసుకున్నాం. ఇక్కడి అభివృద్ధిని చూసిన వాళ్లంతా పార్టీలకు, కులాలకు అతీతంగా మమ్మల్ని, మా నాయకత్వాన్ని మెచ్చుకుంటుంటే చాలా ఆనందంగా ఉంది. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ వెంట నడిచేందుకు 'మేమంతా సిద్ధం'గా ఉన్నాం.

– చింతు ప్రమీల, సర్పంచ్, బెలమరపాలవలస



గ్రామ సచివాలయ భవనాల సముదాయం



అభివృద్ధికి దారిచూపిస్తున్న డీపీఎన్ రహదారి



నాడు-నేడులో ప్రహరీతో సహా నిర్మించిన పాఠశాల



బీసీ కాలనీకి వేసిన సీసీ రహదారి

గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారి లవరాజు, ఏపీడీ రాధ

ఎల్.ఎన్.పేట: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీ పనులు చేపట్టాలని డ్వామా జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు, ఏపీడీ పి.రాధ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉపాధి హామీ పథకం క్షేత్ర, సాంకేతిక సిబ్బందితో జరిగిన సమావేశంలో వీరు మాట్లాడారు. పంచాయతీల వారీగా గుర్తించిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, పనిలోకి వస్తున్న వేతనదారుల కోసం అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం, సాయంత్రం పనులు చేయించాలన్నారు. కొలతల మేరకు పని చేస్తే వేతనం గిట్టుబాటు అంతుందన్నారు. కనీస వేతనం దక్కేలా పనులు చేయించే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. సిబ్బంది నిర్లక్ష్యంగా పనులు చేయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.